## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, మార్చి 5, 2026 పేజీలు : 8


### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణను

# పకడ్బందీగా అమలు చేయాలి

కామారెడ్డి ప్రతినిధి మార్చి 04. (ప్రజాజ్యోతి)



పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు ఎస్పీ, డీఎఫ్ఓ, ఏసీ (ఎల్బీ), సబ్ కలెక్టర్, ఏసీ రెవెన్యూ (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా), డీపీఓ, డీఆర్‌డీఓ, సీఈఓ జెడ్పీ, డీఎంహెచ్ఓ, డబ్ల్యుఓ, డీఈఓ, ఎస్ఈ ఎన్‌పీడీసీఎల్, ఎంసీ కామారెడ్డి, డీఏఓ, డిహెచ్ఎస్ఓ, పీడీ హౌసింగ్, సీపీఓ, ఈఈ పీఆర్, ఆర్డీఓ, డీవైఎస్ఓ, అదనపు డీఆర్‌డీఓ (సెర్ప్), బాన్సువాడ, బిచ్కుండా, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్లు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా), పీడీ మేప్మా, సూపరింటెండెంట్ జి, ఈడీఎం, హెచ్‌హెచ్‌పి

-మిగతా 2లో..

### డిఫెన్స్ డ్రైవింగ్ చేయండి వందేళ్లు

# బతకండి

రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు నివారణ ముఖ్య లక్ష్యం - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




2 లో

### పుష్కరాలకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా

# పటిష్ట చర్యలు

## 2027లో జరిగే పుష్కర ఘాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య

నిజామాబాద్ రూరల్: మార్చి, 4 (ప్రజా జ్యోతి)



గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని 2027లో రాబోయే కందకుర్తి పుష్కర ఘాట్ల వద్ద ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య. బుధవారం రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కందకుర్తి ఘాట్లను ఆయన ప్రత్యక్షంగా సందర్శించి

-మిగతా 2లో..

### మరో మేడారం..

# గుంజేడు ముసలమ్మ జాతర

## - మార్చి 4 నుండి 6 వరకు ముసలమ్మ జాతర



రామారెడ్డి మార్చ్ 04 (ప్రజా జ్యోతి)

మన దేశంలో వివిధ దేవతారాధన పద్ధతులున్నాయి. సంప్రదాయక పూజా వ్యవహారాలు విస్తృతం కాగా గిరిజనులు పూజించే దేవతలూ ఉన్నారు. వారూ దేవతా స్వరూపులే అయితే ఆరాధనా పద్ధతులు వేరుగా ఉండవచ్చు. కానీ వారు పోరాట శక్తి నుంచి మహిమలతోఆరాధించబడుతున్నారు. గిరిజనుల పండుగల్లో మేడారం ఎంతో ప్రసిద్ధి చెందింది.

-మిగతా 2లో..

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణను

# పకడ్బందీగా అమలు చేయాలి

తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కింద ఐదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను శాఖల వారీగా 10 థీమ్‌లతో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖగా వ్యవహరిస్తుందని తెలిపారు.

దశల వారీ కార్యక్రమాలు:

ఏప్రిల్ 2 -- గ్రామ స్థాయి గ్రామసభలు

ఏప్రిల్ 16 -- మండల స్థాయి కార్యక్రమం

మే 2 -- నియోజకవర్గ స్థాయి కార్యక్రమం

మే 22 -- జిల్లా స్థాయి కార్యక్రమం

జూన్ 2 -- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమం

మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 99 రోజుల కాలంలో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

థీమ్‌ల వారీగా కార్యక్రమాలు:

మార్చి 6--15: పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక డ్రైవ్. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రతపై దృష్టి సారించాలన్నారు.

ఏప్రిల్ 6--11: ఆరోగ్యం -- ఆరోగ్య శిబిరాలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు.

ఏప్రిల్ 13--18: "అరైవ్--అలైవ్" కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ తనిఖీలు.

ఏప్రిల్ 20--25: సంక్షేమం -- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల అమలు సమీక్ష.

ఏప్రిల్ 27--మే 2: పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు అడ్డుకట్టపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు.

మే 4--9: రైతు సంక్షేమం -- వ్యవసాయం, సాగునీరు, ఎరువులు--విత్తనాల సరఫరా, నిరంతర విద్యుత్ అందుబాటు.

మే 11--16: విద్య -- పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, హాజరు, బోధన నాణ్యతపై సమీక్ష.

మే 18--23: యువత, క్రీడలు -- క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు.

మే 25--30: మహిళలు -- స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగం.

జూన్ 1--12: పర్యావరణం -- వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు.

పరిశుభ్రత కార్యక్రమాలను మార్చి 6 నుంచి 16 వరకు విస్తృతంగా నిర్వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మహిళా సంఘాల రుణాల పంపిణీ, వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ భోజన నాణ్యత, పారిశుధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని స్పష్టం చేశారు.

99 రోజుల ప్రజాపాలన లో భాగం గా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ప్రణాళిక:

1). ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు సబ్సిడీ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఆయిల్ పామ్ వేసుకున్న రైతుల వ్యవసాయ క్షేత్ర ల లో డిమాంస్ట్రేషన్స్ నిర్వహించడం జరుగుతుంది .

2. పండ్ల తోటలు మరియు కూరగాయల సాగు చేసే రైతులకి ఎంఐడిహెచ్ పథకం కింద ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సబ్సిడీ ల మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది. 3. వేసవి కాలం లో కూరగాయల సాగు ని పెంచడానికి రైతులకి కూరగాయల మినీ కిట్స్ నీ అందించి రైతులకి అవగాహన కల్పించడం జరుగుతుంది.

4. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ల గురించి తెలియచేసి, డ్రిప్ వాడకం దానివల్ల దిగుబడి ఎలా పెరుగుతుంది అని తెలియచేయడం జరుగుతుంది.

5. పట్టు పరిశ్రమ శాఖ ద్వార అందిస్తున్న సబ్సిడీ గురించి రైతులకి అవగాహన కల్పించడం జరుగుతుంది.

ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాలపై శాఖల వారీగా సమగ్ర రోజువారీ ప్రగతి నివేదికలు సమర్పించాలని, అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

### పుష్కరాలకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా

# పటిష్ట చర్యలు





పర్యవేక్షించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మహిళల కోసం ప్రత్యేకంగా దుస్తులు మార్చుకునే గదులు, పుష్కర ఘాటుకు వచ్చే-వెళ్లే రహదారుల అభివృద్ధి, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే నీటిలో ఎవరూ మునిగి ప్రాణనష్టం జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. గత పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లపై గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, ఈసారి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు పార్కింగ్ సమస్యలు, రవాణా అంతరాయాలు లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, రెంజల్ ఎస్ఐ కే. చంద్రమోహన్, కందకుర్తి సర్పంచ్, ఉపసర్పంచ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### మరో మేడారం..

# గుంజేడు ముసలమ్మ జాతర

ఆ జాతర తర్వాత ఎంతో మంది భక్తులు హాజరయ్యే మరో జాతర, అంతగా బయటివారికి తెలియనిది శ్రీ గుంజేడు ముసలమ్మ జాతర. ఉమ్మడి వరంగల్ (మహబూబాబాద్) జిల్లా పాఖాల కొత్తగూడెం మండలం గుంజేడుకు ఒక కిలోమీటర్ దూరంలో ముత్యాలమ్మ తోగు వద్ద ఈ జాతర జరుగుతుంది. ఇది హనుమకొండ నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. మేడారం స్థల పురాణానికి ఈ వేడుకకు ఎన్నో సారూప్యతలు ఉండటం గమనార్హం. మేడారం జాతర మాదిరే ఇది కూడా రెండేళ్ళకోసారి జరుగుతుంది. అంతేకాక మనిషి దేవతగా రూపాంతరం చెందిన దేవతల్లో ముసలమ్మ ఒకరు. రెండేళ్ల కొకసారి జరిగే ఈ జాతరకు ప్రత్యేకంగా రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది గిరిజన, గిరిజనేతర భక్తులు హాజరవుతారు. ప్రతీ శుక్రవారం ప్రత్యేక పూజలు జరుగుతాయి. దీనిని కోయ తెగకు చెందిన తోలెం వంశీయులు వడ్డెలుగా (పూజారులు) గా ఉంటారు. (గతంలో పూనెం వారికి సంబంధించినది). ఈ జాతర 1975 - 76 నుంచి క్రమం తప్పకుండా జరుగుతోంది. ఒకప్పుడు కేవలం వడ్డెలు, ఆదివాసీలే భక్తులుగా ఉండగా ఇప్పుడు గిరిజనేతరులు కూడా జాతరలో పాలుపంచుకుంటూ ఉండడంతో ఇది సకల జన జాతరగా వెలుగొందుతోంది. స్థల పురాణం ప్రకారం ముసలమ్మ కాకతీయులు పాలనలో 12వ శతాబ్దంలో చత్తీస్ ఘఢ్ లోని బస్తర్ అటవీ ప్రాంతం నుంచి గుంజేడు చేరింది. ఇందుకు చారిత్రక ఆధారాలున్నాయని చెబుతారు. కాని మౌఖిక కథనాలే మూలాధారం. ముసలమ్మ కొడుకు ఉర్రె మారయ్య. అప్పట్లో ఆమె కుటుంబం బస్తర్ నుంచి గోదావరి తీరం దాటి వెడుతూ గుంజేడు శివారులోని తోగు వద్ద సేద తీరడానికి ఆగింది. వారి వద్ద ఉన్న ధనరాశు లు, మణి మాణిక్యాలు చూసిన పిండారి దండు (దోపిడీ దొంగల ముఠా) దాడి చేసింది. అడ్డుకోబోయిన ముసలమ్మ చెల్లెలు ముత్యాలమ్మ ముక్కు, చెవులు కోశారు ఆ దుండగులు. ఆగ్రహించిన ముసలమ్మ తన మహిమా శక్తితో వారిని శపించి, తరిమేసి తన సంపదను తిరిగి లాక్కుని అక్కడ ఉన్న ఒక రాళ్ళ గుట్టపైకి వెళ్ళి అదృశ్యమైంది అని చెబుతారు ఆదివాసీలు. అక్కడే ఉన్న వాగు అంచున చెట్టు వేళ్ళపై ఏర్పడిన 'ప్రతిమ' ఆధారంగా గిరిజనులు చెట్టు వద్దనే పూజలు చేయడం ప్రారంభించారు. తాము కోరుకున్న కోర్కెలు తీర్చే అమ్మవారు కావడంతో కొందరు గిరిజనేతరులు కాలక్రమేణ గుడి నిర్మాణం చేశారు. గుంజేడు ముసలమ్మ జాతర అటవీ ప్రాంతంలో ప్రకృతి సోయగాల మధ్య జరగడంతో దానిని ప్రకృతి ఆరాధనకు సంబంధించిన పండుగగా కూడా కొందరు భావిస్తారు. అక్కడ ప్రకృతి ఒడిలో భక్తులు సేద తీరుతుంటారు. ముసలమ్మ తల్లి అనుగ్రహం వల్ల సంతానం, సంపద, పంట పొలాలు, ధాన్యం, వ్యాపారం, ఉద్యోగం వంటి కోర్కెలు తీరడం వల్ల అనూహ్యంగా భక్తుల సందర్శన పెరిగింది. ప్రతి శు క్రవారం ఇక్కడికి వచ్చే భక్తులతో శివసత్తుల పూనకాలు, పొర్లు దండాలు, భక్తుల చిందులు వంటి వాటితో జరిగే వేడుకలు చూడముచ్చటగా ఉంటాయి. గిరిజన సంస్కృతితో జరిగే కార్యక్రమాలలో ఇపుడు మార్పులు వచ్చాయని కొందరు చెబుతున్నారు. ఈ జాతర 1994 నుండి దేవాదాయశాఖ పరిధిలోకి చేరటంతో పూజా విధానం బ్రాహ్మణీయ సంస్కృతిలోకి మారింది. ఇక్కడి కోయ జాతి వడ్డెలు దీన్ని పాటిస్తున్నారు. ఇప్పుడు గిరిజనేతర వ్యాపారులు దాతలుగా వచ్చి దేవతకు విగ్రహాన్ని మహాబలిపురం నుంచి తెప్పించారని, తోరణాన్ని, గోపురాన్ని ఏర్పాటు చేశారని అంటున్నారు. ఆదివాసీ పూజారులకు కీసర గుట్ట లోని ఒక ఆధ్యాత్మిక కేంద్రంలో శిక్షణ నిచ్చి అమలు చేస్తున్నారు. ఇది ఆదివాసీ పెద్దల తీర్మానం గాని, పెసా చట్ట ప్రకారం జరిగిన తంతు కాదు. అయితే ఇందువల్ల ఆదివాసీల పూజా విధానాలు వంటివి మారిపోయే అవకాశం ఉందని, ఇది ఆచారంగా వస్తున్న వారి సంస్కృతికి విరుద్ధమని కొందరు ఆవేదన కూడా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మేడారం మాదిరి ముసలమ్మ జాతర కూడా ఎంతో మంది భక్తులను ఆకర్షిస్తోంది. కాబట్టి దేవాదాయ శాఖ వారు భక్తులకు ఇప్పుడిప్పుడే వసతులు కల్పిస్తున్నారు. ఇంకా సకల సౌకర్యాలు కల్పించాలి. తగిన సిబ్బందిని నియమించి పర్యావరణం, పారిశుధ్యాన్ని కాపాడాలి. జాతరలో ఆదివాసీల సంప్రదాయాలను కాపాడుతూ జాతర ఆదాయాన్ని ఆదివాసీ సంక్షేమానికి నియమించి వినియోగించాలి.

### డిఫెన్స్ డ్రైవింగ్ చేయండి వందేళు

# బతకండి

కామారెడ్డి ప్రతినిధి మార్చి 04. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిఎస్పి ఆఫీస్ ఆవరణలో ఆర్టీసీ కార్మికులకు ఆటో కార్మికులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తూ అవసరం ఉన్న వాళ్లకు కంటి అద్దాలు ఇస్తూ కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయబడును అని పోలీస్ శాఖ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత లో భాగంగా డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడుతుందని. ముఖ్య ఉద్దేశం ప్రమాదాలు జరగకుండా ఉండటమే అని మరియు. ప్రమాదాలు దొంగతనాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఏఎస్పీ చైతన్య రెడ్డి పట్టణ సీఐ నరహరి ఎస్సై రంజిత్ పోలీస్ శాఖకు మరియు డిఎంహెచ్వో రవీందర్ గౌట్ ఆర్ ఎం సంతోష్ లకు అభినందనలు తెలుపుతూ కార్మికులు సురక్షితంగా ఉండాలని డిఫెన్స్ డ్రైవింగ్ చేసి మీరు 100 ఏళ్ళు బతికి మీ పిల్లల భవిష్యత్తు బాగు చేసుకోవాలని జిల్లా ఎస్పీ కొరడం జరిగింది. డి ఎం హెచ్ ఓ రవీందర్ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైతే కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టిన కామారెడ్డి పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు కార్మికు తిరుపతి మాట్లాడుతూ డ్రైవర్ల కోసం చేపట్టిన ఈ ఉచిత కంటి పరీక్షలు డ్రైవర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కామారెడ్డి పోలీస్ శాఖకు కామారెడ్డి వైద్యశాఖకు కార్మిక డ్రైవర్ అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పోలీస్ శాఖ మరియు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాఘవపూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ

**కామారెడ్డి రూరల్ మార్చి 4 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం అయిన కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారురాలికి ఆర్థిక సాయం ఘనంగా అందజేశారు. గ్రామానికి చెందిన భూక్య మనవ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1,01,116 (ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలు) చెక్కును కామారెడ్డి శాసనసభ్యులు తాటిపల్లి వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వినీల అధ్యక్షత వహించగా, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులను సత్కరించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాల సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం చేరేలా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ వినీల మాట్లాడుతూ, రాఘవపూర్ గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా తాము కృషి చేస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం వల్ల పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసా లభిస్తోందని ఆమె పేర్కొన్నారు.



లబ్ధిదారుల కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు, గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యేతో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ కార్యక్రమం గ్రామస్తుల మధ్య ఆనందోత్సాహాలను నింపింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

# శబ్ద కాలుష్యంపై ప్రత్యేక చర్యలు

**- కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో మాడిఫైడ్ సైలెన్సర్ల ధ్వంసం**

**- ఆకతాయిల ఆగడాలకు చెక్.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**- ఏఎస్పీ-బి.చైతన్య రెడ్డి, వెల్లడి**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 04. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణంలో ఇటీవలి కాలంలో ద్విచక్ర వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చడం వల్ల అధిక శబ్ద కాలుష్యం ఏర్పడుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు మరియు రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆకస్మికంగా వచ్చే అధిక శబ్దం ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా రోడ్డు ప్రమాదాలకు కూడా దారితీసే ప్రమాదం ఉన్నది. ఈ నేపథ్యంలో ఈరోజు కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఆధ్వర్యంలో, పట్టణ సీఐ ఎస్.ఎస్. నరహరి సమక్షంలో మాడిఫైడ్ సైలెన్సర్ల ధ్వంస కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డి, మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు చట్టవిరుద్ధంగా మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చడం నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి వాహనాలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) వంటి



నేరాలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

పట్టణ ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే విధంగా శబ్ద కాలుష్యం సృష్టించే వారిని ఏమాత్రం సహించబోమని, అట్టి వాహనాలను వెంటనే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతత కోసం ఇటువంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఎస్.ఎస్. నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కెన్నెడీ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

**- అభినందించిన పలువురు**

కామారెడ్డి ప్రతినిధి మార్చి 04. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కెన్నెడీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీని 9వ తరగతి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు, 9వ తరగతి విద్యార్థులు కలిసి ఆనందంగా పాల్గొన్నారు. పాటలు, డాన్సులతో విద్యార్థులు కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ చాటాలని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ డేనియల్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు. వారిలో నూతనోత్సాహాన్ని నింపుతూ, పదవ తరగతి పరీక్షల్లో పదికి పది మార్కులు సాధించేలా కట్టుదిట్టంగా సిద్ధం కావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పలువురు విశాలమైన వాతావరణంలో ఇలాంటి అంగుహార్ బాటలు లేకుండా ప్రకృతి లో నిర్వహించిన విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# గాంధారి తహసీల్దార్ కార్యాలయంలో చల్లని నీటి సౌకర్యం



**గాంధారి, మార్చి 04 (ప్రజాజ్యోతి)**

వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం గాంధారి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చల్లని తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ రేణుక చౌహాన్ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రేణుక చౌహాన్ మాట్లాడుతూ, ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా ఈ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నందున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చల్లని నీటి సదుపాయం అందుబాటులో ఉంచామని చెప్పారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెక్కుల జాతర

**-- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**-- 57 చెక్కులు లబ్ధిదారులకు అందజేత**



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 4 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు పట్టణంలో గల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. 57 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద మధ్యతరగతి కుటుంబాలలో ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా ఎంతో మందికి లబ్ది చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాన్ని పర్యటించారు. సొంత నిధులతో పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నా నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడితే సహించబోమని ఈ సందర్భంగా భూ బకాసురులను హెచ్చరించాడు.

## లైన్మెన్ దివస్ ఘనంగా నిర్వహణ

రాజంపేట మార్చి 4 (ప్రజా జ్యోతి)

రాజంపేట సెక్షన్ కార్యాలయంలో లైన్మెన్ దివస్‌ను ఏఈ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సోదరులకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యుత్ ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులు మరియు వినియోగదారులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో భద్రతా నిబంధనలు పాటిస్తూ, సంస్థకు నష్టం కలగకుండా కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్మిక సోదరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ స్థలాలపై కబ్జా ఆరోపణలు

## సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలంటూ ఫిర్యాదు

గాంధారి, మార్చి 04 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో గ్రామపంచాయతీకి చెందిన స్థలాలపై అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్థులు బుధవారం ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు . గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఈ వినతి పత్రం అందజేశారు.గ్రామ ప్రజల వివరాల ప్రకారం... ఉమ్మడి రాష్ట్ర కాలంలో నాగ్లూర్ గ్రామంలో ప్రభుత్వ మరియు పట్టేదారుల నుంచి స్థలాలు కొనుగోలు చేసి పేదలకి ఇండ్ల పట్టాలు మంజూరు చేశారు. మిగిలిన ఖాళీ స్థలాలలో గ్రామానికి చెందిన పశువులు నీరు తాగేందుకు ప్రత్యేకంగా వాటర్ ట్యాంక్ నిర్మించి నీటి సౌకర్యం కల్పించారు.అయితే కొంతకాలంగా ఆ ట్యాంక్ నిరుపయోగంగా మారిన నేపథ్యంలో, కొందరు వ్యక్తులు దానిని కూలగొట్టి రాళ్లు, రప్పలు, మోరమ్ పోసి దారి కబ్జా చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తద్వారా పక్కనే ఉన్న ఇండ్లకు వెళ్లే మార్గాన్ని అడ్డగించి, ప్రస్తుతం ఆ స్థలాన్ని నివాస స్థలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.ఈ విషయంపై వెంటనే గ్రామపంచాయతీ సర్వే నిర్వహించి, అక్రమంగా



ఆక్రమించుకున్న స్థలాలను స్వాధీనం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బీజేపీ గాంధారి మండల వైస్ ప్రెసిడెంట్ జాదవ్ రమేష్ మాట్లాడుతూ, ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీదేనని అన్నారు. గ్రామ ప్రయోజనాలకు చెందిన స్థలాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జయరాజు రావు, నాగ్లూర్ సాయిలు, చిన్నపటోళ్ల సంజు, శేఖర్ గౌడ్, మక్త చందర్ రావు, జాదవ్ కిరణ్ పటేల్, మాజీ సర్పంచ్ దోబ్బాల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుడు చుక్కల రాజు, చుక్కల నాగరాజు, ఇస్త్రారి గారి రవి, మాజీ ఉపసర్పంచ్ అక్కు బాయి నారాయణరావు మరియు నాగ్లూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అడవులకు అగ్ని ముప్పు.. అప్రమత్తంగా ఉండాలి

## ముదెల్లిలో అటవీ శాఖ ఫైర్ అవేర్నెస్ డ్రైవ్ అవగాహన

**గాంధారి, మార్చి04(ప్రజాజ్యోతి )**

వేసవి వేళ అడవులకు అగ్ని ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హేమచందన సూచించారు.గాంధారి మండలంలోని ముదెల్లి అటవీ ప్రాంతంలో బుధవారం అటవీ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండిన గడ్డి, ఆకులు, చెత్తకు నిర్లక్ష్యంగా మంటలు పెడితే చిన్న మంట పెద్ద అగ్ని ప్రమాదంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఇతర అవసరాల కోసం అడవిలోకి వెళ్లే వారు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమానాస్పదంగా ఎక్కడైనా మంటలు గమనించిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అటవీ సంపద సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మొజ్జం అలీ ఖాన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు సునీత, ప్రతిభ, బీట్ ఆఫీసర్లు




శ్రీకాంత్, హనుమండ్లు, ముదెల్లి గ్రామ సర్పంచ్, విలేజ్ కమిటీ సభ్యులు, ట్రాక్టర్ యూనియన్ ప్రతినిధులు, అటవీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలతో ప్రాణహాని ఉంది

## గిరెడ్డి మహేందర్ రెడ్డి

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మార్చ్4**

బిజెపి కార్యకర్తలతో ప్రాణాన్ని ఉందని గిగిరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు, బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ?ఎమ్మెల్యే రమణారెడ్డి రాజకీయ ముసుగులో సాగిస్తున్న అరాచకాలు, అవినీతి దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని భయంతో డ్రామాలాడుతున్నాడని ధ్వజమెత్తారు, కాలేజీ భూముల విషయాల గురించి ఎమ్మెల్యే రమణారెడ్డి తో ఫోన్ సంభాషణ చేశానని తెలియజేశారు. నాకు 62 సంవత్సరాలు నేను ఒక్కడినే దాడి చేయడానికి ఎలా వస్తాను అని ప్రశ్నించారు? కావాలనే నాపై దాడి చేశారని ముద్ర వేస్తున్నారని అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను తెలియజేశారు. శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే రమణారెడ్డి తో సంఘటనకు రెండు రోజుల ముందు వారితో మాట్లాడానని వారితో మంచి సంబంధాలు ఉన్నాయి కాబట్టే ఎమ్మెల్యే రమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ కి వెళ్ళానని తెలియజేశారు. ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి స్నేహితుడు, నేను దేవుని మీద ప్రమాణం చేసి చెప్పగలను దాడికి రాలేను అని. మరి ఎమ్మెల్యే రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి చెప్పగలరా? కేంద్రం నుండి ఎమ్మెల్యే రమణారెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ నిధులు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామని, కామారెడ్డి అభివృద్ధిలో పోటీపడాలని, నాయకులను తిట్టడంలో పోటీ పడద్దని తెలియజేశారు.?రమణారెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఘటనలో నా వెంట ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉన్నా.ఇంద్ర చౌక్ నుండి రమణారెడ్డి ఇంటి వరకు నేను ముక్కు నేలకు రాస్తాను.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, బిక్నూర్ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరన్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగ ఓట్ల పై కన్నెర్ర

**-- 38 వ వార్డులో దొంగ ఓట్ల కలకలం**

**-- 3 ఓట్ల తేడాతో ఓడిపోయిన రంగ మాధవి**

**-- రీపోలింగ్ నిర్వహించాలని,కోర్టును ఆశ్రయించిన అభ్యర్థి**



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 4 (ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని 38వ వార్డు అభ్యర్థి రంగా మాధవి జిల్లా మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించారు. బుధవారం మాధవి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల సమయంలో అవకతవకలు జరిగాయని, రెండు వందల వరకు దొంగ ఓట్లు పడడంతో తన ప్రత్యర్థి గెలుపు ఖరారు అయిందని ఆమె పేర్కొన్నారు. కేవలం మూడు ఓట్ల తేడాతో ఓడిపోవడం తో తిరిగి మళ్లీ రీపోలింగ్ జరిపించాలని ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

## అనాధశ్రమ చిన్నారులకు బుక్స్, పండ్లు పంపిణి

**- మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.**



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 04. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి మండలంలోని భవానిపేట్ శివారు చిల్డ్రన్ హోమ్ లోని చిన్నారులకు బుక్స్,పెన్స్ డిక్షనరీ లు మరియు పండ్లు పంపిణీ చేసిన చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శు భాకాంక్షలు చెపుతూ కలవడానికి వచ్చే వాళ్లకి షాలువాలు,పూల బొకేలకి బదులుగా నోట్ బుక్స్,పెన్స్ ఇతర అవసరమైనా వస్తువలని ఇవ్వాలని చెప్పడం జరిగింది. దీనికి సహృదయంతో స్పందించిన వారు నోట్ బుక్స్,డిక్షనరీ లు ఇవ్వడం ఇవ్వడం జరిగింది.వాటిని వెంటనే మనకు దగ్గరలో ఉన్న ఆశ్రమం చిన్నారులకు నోట్ బుక్స్,పెన్స్,డిక్షనరీ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఎవరైనా దాతలు ఉంటే కూడా సమాజ సేవలో ముందుండాలని, మానవ సేవే మాధవ సేవ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ హోమ్ నిర్వాహకులు శోభన్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,బంగారు దేవదాసు,ఇటుకల శ్రీనివాస్, అక్షయ్,ప్రేమ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం

### మార్చి 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు



గాంధారి, మార్చి 04 (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో మార్చి 6వ తేదీ నుంచి 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించినట్లు సమాచారం. ఈ విషయాన్ని కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన తెలియజేశారని కాంగ్రెస్ పార్టీ గాంధారి మండల యూత్ ఉపాధ్యక్షుడు మేత్రే లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కనీస మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పరిశుద్ధత, తాగునీటి సౌకర్యం, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి సమస్యలను గుర్తించి 99 రోజుల వ్యవధిలో పరిష్కరించే విధంగా ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# క్యాసంపల్లి అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ




కామారెడ్డి రూరల్ మార్చి 4 ప్రజా జ్యోతి



### -పిల్లల ఆరోగ్యం
### -- పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించిన సూపర్వైజర్ పద్మజ

కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో హాజరైన చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. పిల్లల పెరుగుదల సరైన దిశలో ఉందా లేదా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం నాణ్యతను తనిఖీ చేసి గుడ్లు, బాలామృతం సరైన విధంగా పంపిణీ చేస్తున్నారో లేదో పరిశీలించారు. చిన్నారులకు పోషకాహారం సమయానికి అందేలా చూడాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అలాగే కేంద్రాల్లో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి అవసరమైన చోట సవరణలు చేయాలని తగు సలహాలు ఇచ్చారు.
ప్రీ స్కూల్ నిర్వహణ విధానాన్ని కూడా పరిశీలించి చిన్నారుల విద్యాభ్యాసంపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, శుభ్రత, పోషకాహారం, విద్యా ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. గ్రామంలో చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూపర్వైజర్ పద్మజ తెలిపారు.

# ఇస్రోజీవాడి -- గర్గుల్ గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కామారెడ్డి రూరల్ మార్చి 4 ప్రజా జ్యోతి
ఐదుగురు లబ్ధిదారులకు రూ.1,01,116 చొప్పున ఆర్థిక సహాయం -- ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలుస్తోంది
కామారెడ్డి మండలం పరిధిలోని ఇస్రోజీవాడి, గర్గుల్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేసి ఆశీర్వదించారు. ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు, గర్గుల్ గ్రామానికి చెందిన ముగ్గురికి కళ్యాణ లక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి రూ.1,01,116 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. దుబ్బాక సరిత, దుబ్బాక శ్రావణి చెక్కులు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. మొత్తం ఐదుగురు కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా వేలాది కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.
రెండు గ్రామాలకు చెందిన జి.పి.ఓ రవి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన పత్రాలు సమర్పించి అర్హత పొందాలని సూచించారు.
కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చెక్కులు అందుకున్న కుటుంబాలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు.
గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలు వేగవంతం కావడంతో ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది. కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు గ్రామీణ పేద కుటుంబాలకు నిజమైన ఆర్థిక బలాన్ని అందిస్తున్నాయని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### -ఏఎస్పీ, బీ.చైతన్య రెడ్డి








రామారెడ్డి మార్చ్ 04 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి పోలీస్ స్టేషన్ ను ఏఎస్పీ చైతన్య రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లు, స్టేషన్ పరిపాలన విధానం మరియు భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరిత గతిన పరిష్కరించాలని, విచారణలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ సమయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. రామన్, సబ్ ఇన్స్పెక్టర్ పి. రాజశేఖర్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు. స్టేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, కేసులను వీలైనంత త్వరగా దర్యాప్తు చేయాలని సూచించడం జరిగిందని స్థానిక ఎస్సై పి రాజశేఖర్ తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

రామారెడ్డి మార్చ్ 4 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం గ్రామ రైతు వేదికలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు ఆరుగురికి చెక్కులు అందజేయడం జరిగింది. తదుపరి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఐదుగురికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్డర్ కాపీలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఉమాలత, ఆర్ఐ రవికాంత్, లబ్ధిదారులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# వడ్డూరు గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**కామారెడ్డి రూరల్ మార్చి 4 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలంలోని వడ్డూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసనసభ్యులు కోటిపల్లి వెంకట రమణారెడ్డి అర్హులైన లబ్ధిదారికి రూ. 1,01,116 విలువైన చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లల వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గ్రామస్థుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాలు సమర్పించి అర్హత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జి.పి.ఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, యువత మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెక్కు అందుకున్న లబ్ధిదారుల కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రభుత్వ సహాయంతో తమ కుటుంబానికి ఎంతో ఉపశమనం లభించిందని వారు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలు వేగవంతం కావడంతో ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని, ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# లబానా సామాజిక వర్గానికి దక్కిన గౌరవం



## కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర పద్నావిష్‌లతో ప్రత్యేక భేటీ

**గాంధారి, మార్చి 04 (ప్రజాజ్యోతి)**

సిక్కు మత గురువు గురు టేక్ బహదూర్ 350వ వార్షికోత్సవం (షాహిదీ దివస్) సందర్భంగా న్యూ ముంబైలో నిర్వహించిన భారీ కార్యక్రమంలో లబానా సామాజిక వర్గం తమ ఉనికిని చాటుకున్నారు . సుమారు 20 లక్షల మంది హాజరైన ఈ చారిత్రాత్మక వేడుకలో లబానా, గోర్ బంజారా, సికలిగర్, సకల్లిరి,సిక్కు సమాజాలు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పద్నావిష్, ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ సిందే లబానా సామాజిక వర్గ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లంగర్ సేవలో భాగంగా వారికి భోజనం కేంద్ర మంత్రి అమిత్ షా వడ్డించారు.తెలంగాణలోని గాంధారి మండలానికి చెందిన బస్సి రాతిరామ్ నాయక్ సహా 11 మంది సభ్యులకు ఈ గౌరవం దక్కడంపై లబనా సమాజ్ ఆనందం వ్యక్తం చేశారు. లబానా సమాజ్ మహిళలు, పురుషులు సంప్రదాయ ఆటపాటలతో నృత్యాలు చేసి సభలో సందడి చేశారు.లబానా సహాయ నిధి చైర్మన్ రామేశ్వర్ బహు కృషితో కేంద్ర మంత్రి, మహారాష్ట్ర సీఎంతో ప్రత్యేక అపాయింట్‌మెంట్ లభించిందని లబానా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా లబానా సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలను అమిత్ షా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు






వెల్లడించారు.మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం లబానా వర్గానికి ఇస్తున్న ప్రాధాన్యతను చూసి తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించాలని నాయకులు కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రితో లబానా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుజరాత్ కు చెందిన రంజిత్ సింగ్ నాయక్,మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రవీణ్ నాయక్, శాంబులాల్ నాయక్, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కేశవ్ నాయక్, రాజస్థాన్‌కు చెందిన భీజులాల్ నాయక్, తెలంగాణ నుంచి ఇంద్రవెల్లి రామ్ సింగ్ మహారాజ్,పలువురు మహారాజ్ లు, తాన్ సింగ్ నాయక్, రాతిరామ్ నాయక్, జగదీష్ నాయక్, బిషన్ నాయక్, ప్రేమ్ సింగ్ నాయక్, గంగారం నాయక్ ఇతర ముఖ్య నేతలు,తదితరులు పాల్గొన్నారు. గాంధారి మండలం నుంచి సుమారు 200 మంది లబానా మహిళా లు,నాయకులు హాజరై సంఘీభావాన్ని చాటుకున్నారు.

## తాండూర్ లో ఘనంగా హోలీ సంబరాలు

**నాగిరెడ్డిపేట్, మార్చి4(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో బుధవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.రంగురంగుల రంగోలి అంగరంగ వైభవంగా చిన్న పెద్దలు తేడా లేకుండా ఆనందోత్సాహాలతో పాటు ఆటపాటలతో రకరకాల రంగులను ఒకరికి పై ఒకరు చల్లుకున్నారు. ఈ యొక్క పండగ ప్రతీక చెడుపై మంచి ప్రభావం చూపే విధంగా హోలీ పండగ వాతావరణాన్ని ఎంజాయ్ చేయడానికి చిన్నపిల్లలు సైతం ఆటలు ఆడడం జరిగింది. రంగులు ఆరోగ్యానికి హానికరమని తెలిసి సహజ సిద్ధమైన కలర్ లు, కుంకుమ గులాల్ లాంటివి నీటిలో కలుపుకొని చల్లుకోవడం జరిగింది. నీళ్లతో ఒకరు పై ఒకరు చల్లుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ యొక్క పండగ వాతావరణం గల్లి వాసులను ఆనంద ఉత్సాహాలతో చిన్న పెద్దలు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.



## ఉపాధి హామీ పనులను సందర్శించిన సర్పంచ్

**కామారెడ్డి రూరల్ మార్చి 4 ప్రజా జ్యోతి**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద చిన్న మల్లారెడ్డి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ సమగ్రంగా పరిశీలించారు. గ్రామ అభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా గ్రామంలో అనేక పనులు జరుగుతున్న నేపథ్యంలో సర్పంచ్ స్వయంగా పనుల ప్రగతిని పరిశీలించడం విశేషం.

గ్రామ పరిధిలో చేపట్టిన చెరువుల పునరుద్ధరణ, మట్టి తవ్వకం, ఫార్మ్ పండ్ల అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ శుభ్రత, చెట్ల నాటకం వంటి పనులను సర్పంచ్ ఒక్కొక్కటిగా పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా శాశ్వత ప్రయోజనం కలిగే పనులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కూలీలతో ముఖాముఖిగా మాట్లాడిన సర్పంచ్, వేతనాల చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీలకు వేతనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే గ్రామ పంచాయతీకి తెలియజేయాలని కూలీలకు సూచించారు.సర్పంచ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమైన పథకమని పేర్కొన్నారు. గ్రామంలో నిరుద్యోగం తగ్గించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు, పారిశుద్ధ్య మెరుగుదలకు ఈ పనులు దోహదపడతాయని అన్నారు. చెరువుల పునరుద్ధరణతో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.గ్రామ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు కావాలని సర్పంచ్ స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి కూలీలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. చిన్న మల్లారెడ్డి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులపై సర్పంచ్ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.

## తాళం వేసిన ఇల్లే దొంగలకు బంగారు బాట

**ధర్పల్లి:మార్చ్ /4 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఒక ఇంట్లో దొంగలు పడి తులం బంగారం సుమారు 15 వేల నగదు బట్టలు దోచుకు వెళ్లారు.ధర్పల్లి మండల కేంద్రంలో సబ్ స్టేషన్ సమీపంలో నివసిస్తున్న మంచి కట్టి రామ్ చందర్ అనారోగ్యంతో గత నెల రోజులు నుండి జిల్లా కేంద్రంలోనీ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేయించుకుంటున్నారు. ఈయనకు ఐదుగురు కూతుర్లు. నాలుగవ కూతురు పెళ్లి సామాను బట్టలు ఈ ఇంట్లోనే ఉండటంతో దొంగలు బీరువా పగలగొట్టి దోచుకెళ్లారని. బాధితురాలు ప్రమీల మాట్లాడుతూ తన భర్త అనారోగ్య కారణంతో నిజాంబాద్ జిల్లా కేంద్రంలో చికిత్స అందిస్తున్నామని ఫిబ్రవరి 10వ తేదీ డ్వాక్రా గ్రూప్ పైసలు కట్టడానికి ధర్పల్లికి వచ్చి కట్టినామని అప్పుడు ఇల్లుకు తాళం వేసి వెళ్ళాం అన్నారు. గత 20 రోజుల నుండి ఇంట్లో ఎవరు లేకపోవడంతో తాళం వేసిన ఇండ్లను గుర్తించిన దొంగలు దొంగతనం కు పాల్పడ్డారని అన్నారు. పక్కింటి వాళ్ళు ఇచ్చిన సమాచారంతో మా ఇంటికి ఈ రోజు వచ్చి చూడగా అన్ని తలుపులు తెరిచి ఉండగా లబోది మంటూన్నారు శుక్రవారం దేవి విగ్రహం 12 మాసాలు బంగారం మరియు దేవి హుండీ లో వేసిన సుమారు 15 వేల రూపాయలు ఎత్తుకు వెళ్లారు. ఇంట్లో ఉన్న బట్టలు పెళ్ళి సామాను వంట పాత్రలు అన్ని దోచుకు వెళ్లారు. ఇల్లంతా చిందర వందరగా చేసి కుకింగ్ స్టవ్ మీద పేపర్లు వేసి నిప్పు పెట్టారని ఇంట్లో కరెంటు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని బాధితురాలు తెలిపింది. ఈ విషయమై ధర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు పక్కింటి వారి సమాచారం ఇచ్చిన మేరకు సమాచారం అందుకొని మంచికంటి రామచందర్, భార్య ప్రమీల ఐదుగురు కూతుర్లు వచ్చి చూశారు








-రూ.269 కి ఇవ్వాల్సిన బస్తా.. ఇష్టారాజ్యంగా విక్రయాలు
-వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేసిన రైతులు
-దుకాణానికి షోకాజ్ నోటీసు జారీ



# అధిక ధరలకు యూరియా విక్రయాలు



నాగిరెడ్డిపేట్,మార్చి04(ప్రజాజ్యోతి)

ఒక పక్క యూరియా దొరకక రైతులు నానావస్థలు పడుతుంటే మరో పక్క యూరియా దొరకని రైతుల నుంచి అదనంగా బస్తాకు 30 రూపాయలు వసూలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.ఈ ఘటన కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నర్సింహా ట్రేడర్స్ లో జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా యూరియా బస్తా ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.269. విక్రయించాల్సిన బస్తాను రూ.300లకు విక్రయిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని .బస్తాపై రూ.20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు.మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నర్సింహా ట్రేడర్స్ కు చెందిన యజమాని యూరియా బస్తాలను తెప్పించి బుధవారం ఆన్లైన్ యాప్ లో అప్లోడ్ చేశారు.దీంతో ఎరువుల కోసం రైతులు వెంటనే ఆన్లైన్ లో బుక్ చేసుకొని,యూరియా కోసం దుకా ణానికి రైతులు వెళితే ఒక బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన ధర 269 రూపాయల కంటే 30 రూపాయల చొప్పున అదనంగా విక్రయాలు చేశాడు.మద్దతు ధర కంటే ఎక్కువ ధరకు ఎందుకు విక్రయిస్తున్నవని యజమానికి అడిగితే డీలర్ మొండిగా సమాధానం చెప్పాడని,కొన్ని గ్రామాలకు చెందిన రైతులకోసం యూరియా వచ్చిందని 300 రూపాయల కన్నా తక్కువగా ఇచ్చేది లేదని ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ మొండిగా సమాధానం చెప్పడంతో ఆవేదన వ్యక్తం చేసిన రైతులు వ్యవసాయ అధికారి సాయికిరణ్ కు పిర్యాదు చేశారు. వెంటనే దుకాణానికి చేరుకొని యూరియా విక్రయాలు నిలిపివేయించారు.తనకు గిట్టుబాటు కాదని 300 రూపాయలకు బస్తా చొప్పున విక్రయిస్తామని సమాధానం చెప్పాడు. అప్పటికే రైతులు ఎక్కువ ధరకు యూరియా విక్రయిస్తున్నాడని లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఏవో దుకాణం లో ఉన్న స్టాక్ ను పరిశీలించి నోట్ చేసుకున్నారు.అనంతరం రైతులకు యూరియా కష్టాలు ఎదురుకావద్దని భావించి బస్తాకు 270 రూపాయల చొప్పున విక్రయించాలని దుకాణ దారుని ఆదేశించారు. అయితే లక్ష్మీ నర్సింహ ట్రేడర్స్ అవకతవకల పై జిల్లా వ్యవసాయ అధికారులకు పూర్తి నివేదిక సమర్పిస్తామని వ్యవసాయ అధికారి తెలిపారు.

రైతులకు అవసరమైన యూరియా అధిక ధరలకు విక్రయించి కృత్రిమ కొరత సృష్టించిన వ్యాపారులపై కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ తెలిపారు.రైతుల పిర్యాదు మేరకు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నర్సింహా ట్రేడర్స్ దుకాణాన్ని సందర్శించి తనిఖీ చేసానని,కొంత మంది రైతులకు ఒక బస్తాకు 300 అమ్మిన విషయం వాస్తవమేనని,ఆ దుకా ణానికి షోకాజ్ నోటీసు జారీ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించామన్నారు. మండలంలోని పెర్టిలైజర్ దుకాణదారులు యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అధిక ధరకు యూరియా విక్రయిస్తున్న పెర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

**-ఆశీర్వాదం వాడి గ్రామ రైతు**



నా యొక్క పొలం చిరుపొట్ట దశలో ఉందని, యూ రియా కోసం షాప్ కు వెళ్లగా అదనంగా 30 రూపాయలు చెల్లిస్తేనే యూరియా బస్తాలు ఇస్తాను లేదంటే స్టాక్ లేదు వెళ్లిపొమ్మన్నరు.పొలం చెడిపో తుందని భయంతో అదనంగా 30 రూపాయలు వెచ్చించి బస్తాలు కొనుగోలు చేశాను. ఇలా నాలాంటి వాళ్లు ఎందరో దళారుల పాలవుతున్నారని ప్రభుత్వం వీరి పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాకాసిపేట్ జామ మసీద్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న సి పి పి. సాయి చైతన్య







**నిజామాబాద్ రూరల్: మార్చి, 4 (ప్రజా జ్యోతి)**

బోధన్ పట్టణంలోని బుధవారం సాయంత్రం రాకాసిపేట్ జామ మసీద్‌లో మజీద్ కమిటీ అధ్యక్షుడు గుల్షని ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ సిపి పి. సాయి చైతన్య ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముక్తి జావేద్ నిర్వహించిన దువాలో పాల్గొని అనంతరం ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రంజాన్ మాసం విశిష్టతను వివరించారు. రంజాన్ కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన సమయమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింతగా ఆవిష్కృతమవుతాయని తెలిపారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి బోధన్‌కు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, కృష్ణ, ఎస్సై హబీబ్, మజీద్ కమిటీ సభ్యులు మహబూబ్ గుల్షాని, సయ్యద్ జాకీర్ తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందల్వాయి మండలంలోని ఏకలవ్య పాఠశాలలో విషాదం.

## విద్యార్థి ఆత్మహత్య ?



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 4

ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో చేదు దుర్ఘటన చోటుచేసుకుంది. పాఠశాలలో సెల్ ఫోన్ వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ విద్యార్థి రామ్ చరణ్ సెల్ ఫోన్ తీసుకువచ్చి ఉపయోగించినట్లు సమాచారం. దీనిపై ఉపాధ్యాయురాలు అతనిని మందలించి కొంతసేపు సస్పెండ్ చేసినట్లు తెలిసింది. అనంతరం పిలిచి తిరిగి తరగతి గదిలోకి అనుమతించినట్లు సమాచారం.అయితే రెండోసారి కూడా రామ్ చరణ్ ఫోన్ వాడుతున్న సమయంలో అతను పట్టుబడినట్లు చెబుతున్నారు. ఉపాధ్యాయురాలు మందలించడంతో రామ్ చరణ్ భయానికి గురైనట్లు సహచర విద్యార్థులు చెబుతున్నారు.ఆ తర్వాత అతను బాత్రూంలోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.ఈ ఘటన పాఠశాలలో కలకలం రేపింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరయ్యారు. తమ కుమారుడు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును సంపాదిస్తాడనుకుంటే ఇలాంటి సంఘటన జరగడం తమ కుటుంబానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. మా యొక్క కుమారుని మరణానికి కారణం వారిని చట్టపరంగా శిక్షించాలన్నారు.పాఠశాలలో జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులను పోలీసులు విచారిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దీంతో విషయం తెలుసుకున్న పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కరక గణేష్ ఏకలవ్య పాఠశాలకు చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు విద్యార్థి కుటుంబానికి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకొని మృతి చెందిన రామ్ చరణ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న పిడిఎస్ నాయకులను స్థానిక పోలీసులు సిఐ వినోద్, ఇందల్వాయి ఎస్సై జి సందీప్, డిచ్పల్లి ఎస్సై ఆరిఫ్ లు కల్పించుకొని ఆందోళనకారులను సమోదాయించారు.





## రంజాన్ ఏర్పాట్లపై నగరంలో పర్యటించిన సిపి

నిజామాబాద్ రూరల్ మార్చి 4 (ప్రజా జ్యోతి)

రాబోయే రంజాన్ పండుగను పురస్కరించుకుని నగరంలో భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టారు పి. సాయి చైతన్య. బుధవారం నెహ్రూ పార్క్, శంభుని గుడి, హైమది బజార్, ఖిల్లా రోడ్, బోధన్ బస్టాండ్ పరిసర ప్రాంతాలను కాలినడకన సందర్శించారు.రాబోయే రోజుల్లో వివిధ వ్యాపారస్తులు ఏర్పాటు చేసే తాత్కాలిక దుకాణాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. వ్యాపార సముదాయాలకు స్థల కేటాయింపు ఎలా ఉండాలి, ఎక్కడ ఏర్పాటు చేయాలి, ట్రాఫిక్ జామ్‌లు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. వ్యాపారస్తుల పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీస్ శాఖ తరపున ప్రజలకు సూచనలు అందించేలా సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లపై ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ అధికారులకు ప్రత్యేక దిశానిర్దేశాలు ఇచ్చారు.ఈ పర్యటనలో ట్రాఫిక్ ఏసీపీ మరియు నిజామాబాద్ డివిజన్ ఇన్‌చార్జి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సీఐ ప్రసాద్, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ రఘుపతి, టౌన్ సర్కిల్ సీఐ శ్రీనివాసరాజ్, రెండవ టౌన్ ఎస్‌హెచ్‌ఓ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ ఫలితాలు సాధించాలి

మోర్తాడ్ మార్చ్ 4(ప్రజా జ్యోతి) రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించాలని బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ తెలంగాణ సంస్థ జిల్లా అధ్యక్షులు శిరిసినహల్ నంబులగిరి, సంస్థ ఫౌండర్ షఫీ అన్నారు.మోర్తాడ్ లోని కస్తూరిబా బాలికల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిలో భాగంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు చదువుకున్న పాఠశాల విద్య ఫలితం పదవ తరగతి పరీక్షల ద్వారా పొందవచ్చని, రేపటి ఉన్నత చదువుల కోసం మంచి మార్కులు సంపాదించుకోవడం కీలకమని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మిసిమి రవీందర్ కోశాధికారి హరీష్ మోర్తాడ్ మండల అధ్యక్షుడు నగేష్,శేఖర్, కస్తూర్బా ప్రత్యేక అధికారిని స్వప్నతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక సీజ్

మోర్తాడ్ మార్చ్ 4ప్రజా జ్యోతి



ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎర్గట్ల ఎస్ ఐ అన్నారు. బుధవారం మండలంలోని తడ్ పాకల్ గ్రామ శివార్లలో అక్రమ ఇసుక రవాణా నిరోధించుటలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా పాఠశాల ప్రాంతంలో ఇసుక లోడుతో ఉన్న ఒక ట్రాక్టర్ మరియు దాని పక్కన 15 ట్రాక్టర్ ట్రిప్పుల అక్రమ ఇసుకను గమనించి సీజ్ చేసామని తెలిపారు. అదే విధంగా తడపాకల్ గ్రామములోని గోదాం వద్ద 16 ట్రాక్టర్ ట్రిప్పులు అక్రమ ఇసుక దంపును గుర్తించి సీజ్ చేసామని అన్నారు. మండలంలో ఎవరైనా ఇసుక మొరము అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు వాహనములు సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లకు గాని ప్రైవేటు ఇండ్లకు గాని ప్రభుత్వ పనులకు గాని ఇసుక అవసరం ఉన్నట్లయితే ఆన్లైన్లో తగిన రుసుము చెల్లించి ఇసుక బుక్ చేసుకోవాలని తెలిపారు. ఇసుక సీజ్ విషయంలో సంబంధించిన అధికారులకు సమాచారం ఇవ్వామని తెలిపారు.

# పులి గుర్తులు గుర్తించబడ్డాయి.. ప్రజలు జాగ్రత్త గా ఉండాలి

## అటవీ శాఖ అధికారి రవీందర్.





కమ్మర్ పల్లి మార్చ్ 4,ప్రజా జ్యోతి.

కమ్మర్‌పల్లి రేంజ్‌లోని కోనాపూర్ సెక్షన్‌లోని ఇనాయత్‌నగర్ బీట్‌లో పులి గుర్తులు గుర్తించబడ్డాయి అని కమ్మర్‌పల్లి రేంజ్ అధికారి రవీందర్ తెలిపారు. అయన మాట్లాడుతూ సమీపంలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఒంటరిగా అడవిలోకి వెళ్లవద్దని, పంటకు విద్యుత్ తీగలు బిగించవద్దని అన్నారుబుధవారం రోజున పులి గుర్తులు మనాల సరిహద్దు వైపు వెళ్లాయని కమ్మర్‌పల్లి నుండి 3 ట్రాప్ కెమెరాలను అమర్చారు, టైగర్ గుర్తులు గుర్తించబడిన ప్రాంతాలు మరియు గొర్రెలు, మేకలు, గేదెలు గొర్రెల కాపరులు అటవీ ప్రాంతంలో మేత కోసం అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ముదక్‌పల్లి శివారులో రోడ్డు ప్రమాదం కేసు నమోదు

నిజామాబాద్ రూరల్: మార్చి, 4 (ప్రజా జ్యోతి) మోపాల్ మండలం ముదక్‌పల్లి గ్రామ శివారులో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జడ్. సుష్మిత తెలిపారు.

మంచిప్ప గ్రామానికి చెందిన కొన్దేగల వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మార్చి 2న సాయంత్రం సుమారు 7.30 గంటల సమయంలో ప్యాజియో ఆటో (టీఎస్ 02 యూఏ 6596)ను కమ్మరి రాజు అనే వ్యక్తి నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ రాంగ్‌సైడ్‌కు వెళ్లి, కొన్దేగల శ్యామ్ నడుపుతున్న హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్( ఏపీ 25 ఏ ఆర్ 3405)ను ఢీకొట్టినట్లు పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో కొన్దేగల శ్యామ్‌కు కుడికాలి చిన్న వేలు మరియు మోకాలి వద్ద గాయాలు అయినట్లు తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ జెడ్ సుష్మిత వెల్లడించారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు

నిజామాబాద్ రూరల్: మార్చి, 4 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలంలోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డమీద తండాలో బుధవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగుల హరివిల్లు కురిసినట్టుగా యువత, చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని తండా అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.

హోలీ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పరస్పరం రంగులు చల్లుకుంటూ, సాంప్రదాయ గిరిజన నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు. పెద్దలు చిన్నారులకు ఆశీర్వాదాలు అందించగా, యువత హోలీ సందేశాన్ని తెలియజేస్తూ ఐక్యతను చాటారు.

ఈ కార్యక్రమంలో నాయక్ కర్బారి జి. బాల్‌రాజ్ నాయక్, బి. బద్య కర్బారి, గ్రామ ఉపసర్పంచ్ జి. రవి నాయక్, జి. బాల్‌కిషన్ నాయక్, గిరిజన జన సమితి జిల్లా అధ్యక్షుడు (నిజామాబాద్) తదితరులు పాల్గొన్నారు. వారు హోలీ పండుగ సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు.

తండా ప్రజలంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో పాల్గొనడంతో గడ్డమీద తండాలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.

